



# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 08-10-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 26 పేజీలు : 08 వెల : 1 రూపాయి



## ఇజ్రాయెల్‌కు అండగా ఉంటాం..

### యుద్ధం వేళ మోదీ ప్రకటన

### ఈ దాడి బాధాకరమంటూ వారికి మద్దతు

ఇజ్రాయెల్ : ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం ఉదయం గాజా నుంచి హమాస్ (పాలస్తీనా ఉగ్రవాద సంస్థ) వేలాది రాకెట్లతో ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేయడంతో.. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపై మోదీ స్పందన..

ఈ దాడి బాధాకరమంటూ వారికి మద్దతు ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం ఉదయం గాజా నుంచి హమాస్ (పాలస్తీనా ఉగ్రవాద సంస్థ) వేలాది రాకెట్లతో ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేయడంతో.. ఈ రెండింటి మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్ మాధ్యమంగా ఈ దాడుల్ని ఖండించారు. ఇజ్రాయెల్‌లో ఉగ్రదాడుల వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇజ్రాయెల్‌లోని అమాయక బాధితులకు, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపిన ఆయన.. వాళ్లంతా క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్‌కు భారత్ సంఘీభావంగా నిలుస్తుందని తెలిపారు. మోదీ స్పందనకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి నౌర్ గిలెన్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ నైతిక మద్దతు ఎంతో అవసరమని, ఇజ్రాయెల్ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదిలావుండగా.. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య కొన్ని దశాబ్దాల నుంచి యుద్ధం జరుగుతూనే ఉంది. కొన్ని అంశాల్లో ఇరువురి మధ్య సఖ్యత కుదరని పక్షంలో.. ఇలా గొడవలకు దిగుతున్నాయి. 2021లోనూ వీరి మధ్య యుద్ధం జరిగింది. ఇప్పుడు హమాస్ మెరుపుదాడి చేయడంతో.. వీరి మధ్య మళ్లీ వార్ మొదలైంది. హమాస్ నాయకుడు మహ్మద్ అల్-దీఫ్ ఇజ్రాయెల్‌పై కొత్త 'అల్-అక్సా ఫ్లడ్' సైనిక ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు చొరబాటుకు దిగారు. హమాస్ చేసిన మెరుపుదాడుల కారణంగా భారీగా ఆస్తినష్టం జరగడంతో పాటు కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అటు.. ఇజ్రాయెల్ సైతం ఎదురుదాడికి దిగింది.

ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో ఎమర్జన్సీ విధించారు. ముఖ్యంగా.. సరిహద్దుల్లో ఉన్న ప్రజలందరూ తమ ఇళ్లల్లోనే ఉండాలని, ఎవరూ బయటకు రావొద్దని ప్రభుత్వం సూచించింది. ఇదే సమయంలో ఈ మెరుపుదాడిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పందిస్తూ.. తమ దేశం యుద్ధంలో ఉందని అధికారికంగా వెల్లడించారు.

హమాస్ క్రూరమైన మెరుపుదాడికి దిగిందని, శత్రువులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తీవ్రంగా హెచ్చరించారు.

ఉగ్రవాదులు చొరబడిన ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో తప్పకుండా తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ సైతం మాట్లాడుతూ.. హమాస్ తీవ్రమైన తప్పు చేసిందని, తమ దేశంపై యుద్ధం ప్రారంభించిందని అన్నారు.

## ఆసియా క్రీడల్లో భారత్‌కు వంద పతకాలు..




న్యూఢిల్లీ: ఆసియా క్రీడల్లో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. పతకాల పట్టికలో తొలిసారిగా వంద మార్కును అందుకున్నది. శనివారం ఉదయం ఆర్చరీలో రెండు స్వర్ణాలు సహా నాలుగు పతకాలు, మహిళల కబడ్డీలో గోల్డ్ మెడల్ లభించడంతో ఈ ఘనత సాధించింది. దీంతో 25 స్వర్ణాలు, 35 రజతాలు, 40 కాంస్యాలతో పతకాల పట్టికలో టీమ్‌ఇండియా ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతున్నది. మహిళల కబడ్డీ ఫైనల్‌లో భారత్ 26-25తో చైనీస్ తైపీని మట్టికరిపించింది. దీంతో టీమ్‌ఇండియా స్వర్ణం చేజిక్కించుకుంది. అంతకుముందు ఆర్చరీలో ఇండియాకు నాలుగు పతకాలు లభించాయి. ఆర్చరీ మహిళల కాంపౌండ్ సింగిల్స్‌లో జ్యోతి సురేఖ స్వర్ణం సాధించగా, అదితి గోపీచంద్ కాంస్యం గెలుపొందింది. ఇక ఆర్చరీ పురుషుల కాంపౌండ్ సింగిల్స్‌లో ఓజాస్ ప్రవీణ్ డియోటలేకు స్వర్ణం లభించగా, అభిషేక్ వర్మ సిల్వర్ సొంతం చేసుకున్నాడు. ఆసియా క్రీడల్లో ఓజాస్‌కు ఇది మూడో బంగారు పతకం కావడం విశేషం.

పతకాల పట్టికలో 354 మెడల్స్‌తో చైనా అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ఇందులో 187 స్వర్ణాలు, 104 రజతం, 63 కాంస్యాలు ఉన్నాయి. 169 మెడల్స్‌తో జపాన్ (47 గోల్డ్, 57 సిల్వర్, 65 బ్రోన్జ్), 171 పతకాలతో కొరియా (36 స్వర్ణం, 50 రజతం, 85 కాంస్యం), 100 మెడల్స్‌తో భారత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## చంద్రబాబుకు మద్దతుగా 'కాంతితో క్రాంతి'



అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయనకు మద్దతు తెలుపుతూ తెదేపా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'మోత మోగిద్దాం' తరహాలో 'కాంతితో క్రాంతి' పేరుతో నిరసన చేపట్టింది. శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు తెదేపా నేతలు, కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు లైట్లు ఆపేసి, దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. కొందరు రహదారిపై వెళ్తూ వాహనాల లైట్లు బ్లింక్ చేసి నిరసన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి, దిల్లీలో లోకేశ్ దీపాలు వెలిగించి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ వద్ద ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దీపాలు వెలిగించి సంఘీభావం తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలంతా వాకిళ్లు,

తరువాయి 2లో..

## 'గగన్‌యాన్' మిషన్..

### కీలక పరీక్షలకు ఇస్రో సిద్ధం




బెంగళూరు: అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్ 'కు సన్నాహాలు సాగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ మిషన్‌కు సంబం ధించిన మానవరహిత ఫ్లైట్ టెస్టులను ప్రారంభించనున్నట్లు ప్రకటిం చింది. 'క్రూ ఎస్కేప్ వ్యవస్థ పనితీరును ప్రదర్శించే తొలి 'టెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్-1 ప్రయోగానికి ఏర్పాట్లు సాగుతున్నాయని వెల్లడించింది. అత్యవసర పరిస్థితుల్లో రాకెట్ నుంచి వ్యోమగాములతో కూడిన 'క్రూ మాడ్యుల్'ను సురక్షిత దూరానికి తీసుకెళ్లడంలో 'క్రూ ఎస్కేప్ వ్యవస్థ' సహాయపడుతుంది.

'టీవీ- డీ1' ప్రయోగంలో ఉపయోగించనున్న పీడనరహిత 'క్రూ మాడ్యుల్' చిత్రాలను ఇస్రో విడుదల చేసింది. ఈ క్రూ మాడ్యుల్.. అసలైన క్రూ మాడ్యుల్ పరిమాణం, బరువు, సంబంధిత వ్యవస్థలనే కలిగి ఉంటుంది! క్రూ మాడ్యుల్, క్రూ ఎస్కేప్ వ్యవస్థలతో కూడిన పేలోడ్‌లను రాకెట్ సాయంతో నింగిలోకి ప్రయోగిస్తారు. రాకెట్ ఆరోహణ దశలో గంటకు 1481 కి.మీల వేగంతో ఉన్న సమయంలో.. అత్యవసర పరిస్థితిని కల్పిస్తారు. ఈ క్రమంలోనే భూమికి దాదాపు 17 కి.మీల ఎత్తులో వ్యోమనౌక నుంచి క్రూ మాడ్యుల్ విడిపోయి.. పారాషూట్ల

తరువాయి 2లో..

## ఎర్రకోట హామీలపై ప్రధాని మోదీ సమీక్ష

దిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఆయా పథకాల విధివిధానాలు, అమలు గురించి ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా వారికి రుణ సదుపాయం గురించి ప్రధాని మోదీ స్వాతంత్ర్యో దినోత్సవం రోజున ప్రకటన చేశారు. గృహాలకు సౌర విద్యుత్ గురించీ మోదీ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఆయా పథకాల అమలుపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. నగరాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి బ్యాంకు రుణాలు, వడ్డీలో ఉపశమనం కల్పించేందుకు గృహ రుణంపై వడ్డీ రాయితీ పథకాన్ని కేంద్రం తీసుకురానున్నట్లు తెలుస్తోంది.






## దసరా నాటికి అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులతో

# నూతన రూపాంతరం చెందాలి

### - జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



అనకాపల్లి **(విజయభాను న్యూస్) :** అనకాపల్లి జోన్ లో చేపడుతున్న పలు రోడ్ల విస్తరణ, మరామత్తులు, అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలో రాజుపాలెం నుండి వల్లూరు వరకు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షను, పెరుగు బజార్ జంక్షన్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్, అనకాపల్లి జోనల్ కార్యాలయం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్ లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి నాణ్యతతో దసరా నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజుపాలెం జంక్షన్ నుండి వల్లూరు వరకు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్ విస్తరణ, తారు రోడ్డు పనులు పరిశీలించారు. అనకాపల్లి వై జంక్షన్ నుండి సుంకరమెట్ట జంక్షన్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు, ఫుట్ పాత్ లు, విద్యుత్తు పోల్స్, సెంటర్ మీడియన్ అభివృద్ధి పనులను పరిశీలించి, ఆ ప్రాంతంలో ట్రీ గార్డ్ లతో కూడిన ఆకర్షణీయమైన మొక్కలను ఏర్పాటు చేయాలని, రోడ్ల పనులకు అడ్డంగా వున్న చెట్లను మరో చోటుకి మార్చాలని మొక్కల విభాగపు అధికారులను ఆదేశించారు. రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకంగా వున్న విద్యుత్ స్తంబాలను మార్చుటకు ఇ.పి.డి.సి.ఎల్. సిఏండితో మాట్లాడి చర్యలు చేపడతామని కమీషనర్ తెలిపారు. శారదా బ్రిడ్జి నుండి మల్ల బ్రదర్స్ జంక్షన్ వరకు సెంటర్ మీడియన్, ఫుట్ పాత్ టైల్స్ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కోల్డ్ స్టోరేజ్ జంక్షన్ నుంచి అండర్ బ్రిడ్జి జంక్షన్ వరకు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు తారు రోడ్ పనులను, పెరుగు బజార్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు రోడ్డుకు యిరు వైపులా సిమెంట్ కాలువలను, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, రోడ్డుకు యిరువైపులా

తరువాయి 2లో..

## 108 అడుగుల గణనాధుని అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న నగర మేయర్ దంపతులు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** దొండపర్తి లో వైయస్ జగన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 108 అడుగుల గణేష్ మండపం వద్ద శనివారం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ తొలి పూజతుడు గణనాథుడిని వేడుకుంటే సకల కార్యాలు సిద్ధిస్తాయిన్నారు. 108 అడుగుల గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని ఆ స్వామి సంకల్పం నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు అలాగే వైయస్సార్ యువజన సేన ఏర్పాటు చేసిన ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషమని తెలిపారు. విశాఖ పరిపాలన రాజధాని ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు యువజన నాయకులు నీలాపు సర్వేశ్వర రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర ఇన్చార్జి చిక్కాల విజయబాబు సూచన మేరకు 51 వ వార్డులో బూత్ లెవల్లో తిరిగి 'నేను బాబు తో' అనే కరపత్రాన్ని ప్రతి ఇంటికి పంచి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి చెప్తూ మహిళా పథకాలు గురించి వివరించి ప్రతి మధ్యాహ్నము ప్రతి డోర్లకు వెళ్లి పాన్ షాపులకు వెళ్లి కిరాణా షాపులకి వెళ్లి వార్డ్ లో ఉన్న రోడ్డు పక్కన ఉన్న షాపులు అన్నిటికీ నేను బాబు తోనే కరపత్రాలు పంచుతున్నాం క్లస్టర్ ఇంచార్జి జయరాజు, యూనిట్ ఇన్చార్జులు సనపల కీర్తి, గురుబిల్లి షణ్ముఖరావు, బొడ్డేపల్లి లలిత, పేడాడ మధుసూదన్ రావు, బూత్ కమిటీలతో తిరిగి పంచుతున్నారు.

## గేమ్స్ బాడ్మింటన్ అండర్ 14, 17 బాల బాలికల ఎంపికలు



పరవాడ :- డి ఇ ఓ ఆదేశాలు మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీస్టి.నాగేశ్వరరావు విశాఖపట్నం ఏం.వి.నాగేశ్వరరావు అనకాపల్లి పి.సూరిబాబు అల్లూరి సీతారామరాజు జిల్లా వారి ఆధ్వర్యంలోఉమ్మడి జిల్లాస్థాయి బాడ్మింటన్ యు -14, 17 బాయ్స్ మరియుగర్ల్స్ ఎంపిక ను శనివారం నాడు సంస్కృతి గ్లోబల్ స్కూల్, పరవాడ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగింది.. పరవాడ లో జరిగిన అండర్ 14 పోటీలనుస్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజు ప్రారంభించిచగా..అండర్ 17 పోటీలను సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో అంతర్జాతీయ శిక్షకులు ఎం.వి.వి మురళీ కృష్ణ ప్రారంభిచారు.ఈ పోటీలను నిర్వహించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సీతలక్ష్మి, సీఈఓ కె. నిశంత్ స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు లకు కృతజ్ఞతలు తెలిపినఅనకాపల్లి స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.వి. నాగేశ్వరావు ఇందులో ఎంపిక అయినా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని చెప్పారు . ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జడ్పిటిసి పిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ లోకి జాస్పర్ కార్ల డీలర్‌షిప్ నెక్సాన్ వెహికిల్..




జాస్పర్ కార్ల డీలర్‌షిప్ నెక్సాన్ ఈవి, ఐసిఈ వాహనాలను మార్కెటలోకి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని సెంచురియర్ యూనివర్శిటీ వీసీ ఆచార్య జీఎస్ఎన్ రాజు , మోటార్ ట్రాన్స్ పోర్ట్ అధికారి బుచ్చి రాజు,అన్నారు. మద్దిలపాలెంలోని టాటా మోటర్స్ షోరూమ్‌లో శనివారం ఆయా వాహనాలను ప్రారంభించారు. కార్ల వినియోగదారులకు ఎంతో అత్యాధునికమైన వసతులతో ఈ కార్లు తీసుకువచ్చారని టాటా మోటర్స్ రీజనల్ మేనేజర్ గోపాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ డీజీఎం పంకజ్ కుమార్, జాస్పర్ గ్రూపు ప్రెసిడింట్ బాడిగా రామకృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ తదితరులు పాల్గోన్నారు.

## కేసుల తీవ్రతను బట్టి పోలీసులు పిపిల సలహాలు సంప్రదింపులు తీసుకోవలెను

- కేసుల విషయంలో ఏసీపీ స్థాయి అధికారులు ఇన్స్పెక్టర్ లపై పర్యవేక్షణ ఉండాలి
- నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ రవిశంకర్




విశాఖపట్నం క్రైమ్ (విజయభాను న్యూస్): నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ (ఐ.పి.ఎస్) కమిషనరేట్ నందు గల సమావేశ మందిరంలో పబ్లిక్ ప్రోసిక్యూటర్ లతో మరియు నగర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

నగరంలో పలు కేసులు కోర్టు నందు త్వరితగతిన విచారణకు వచ్చేలా, కేసుల తీవ్రత బట్టి కన్విక్షన్ శాతం పెరిగేలా, అదేవిదంగా ఇరుశాఖలు కేసుల విషయంలో మరింత సమర్థవంతంగా పనిచేయుటకు ఒక ఉమ్మడి కార్యాచరణ రూపొందించి, వాటినీ అమలుపరచటకు తగు చర్యలు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సి.పి రవి శంకర్ మాట్లాడుతూ కేసుల విషయం లో ఎ.సి.పి స్థాయి అధికారులు క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాలని, అవసరం మేరకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల ద్వారా సదరు కేసులకు సంబందించిన పలు విషయాలపై అవగాహన ఏర్పరచుకోవాలని, ప్రత్యేకంగా తీవ్ర నేరారోపణ గల కేసులు, మహిళల పై అఘాయిత్యాలు జరిగిన కేసుల విషయంలో, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, గంజాయి పెడలర్స్ పై నిరంతరం దృష్టి పెట్టి, కన్వెక్షన్ పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ కేసు నందు కోర్టులో కన్విక్షన్ పడేలా పనిచేయాలని, దానికి అనుగుణంగా ప్రతీ కేసు నమోదు మొదలు కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలనీ, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు. ఈ ఉమ్మడి సమావేశంలో నగరానికి చెందిన పలు కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతో పాటు నగర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు, సీపీ ప్రత్యేక చొరవతో నిర్వహించిన పై సమావేశం పట్ల పలువురు అధికారులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## క్లినికల్ రీసెర్చిలో కృత్రిమ మేధపై గీతం వర్క్‌షాప్



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** క్లీనికల్ రీసెర్చిలో కృత్రిమ మేధ మరియు మెషిన్ లెర్నింగ్ ప్రయోజనాలపై సైన్స్ మరియు ఫార్మశీ విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శనివారం తేది: ముగిసింది. గీతం ఫార్మశీ, సైన్స్ కళాశాలలకు చెందిన సీనియర్ ప్రొఫెసర్లు రిసోర్స్ పర్సన్‌లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన గీతం ఫార్మశీ కళాశాల డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యరంగంలో కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు.

పరిశ్రమలకు విద్యాలయాలకు మద్య సంబంధాలు ద్వారా నూతన అవకాశాలు సృష్టించవచ్చునన్నారు. కార్యక్రమానికి గీతం కెరీర్ గైడెన్స్‌సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్, డాక్టర్ రోజీనా మాథ్యు, ప్రభామహంతి, అమిత్ జకారియాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు కే ఆదర్శనీయం ఎస్ ఆర్ శంకరన్

- జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ ఏ రాజు
- ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల లో వర్ధంతి



విజేతలైన విద్యార్థినిలతో నివాళులు అర్పించారు యమ్ ఏ రాజు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : ప్రస్తుతం రాష్ట్రంలో దివంగత కలెక్టర్ ఎస్ ఆర్ శంకరన్ వంటి అధికారులే అవసరం అని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు అన్నారు.శనివారం శంకరన్ వర్ధంతి సందర్భంగా నర్సీపట్నం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల లో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దళిత సేవా పరిరక్షణ (డి యస్ పి) సంఘ జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు అధ్యక్షతన జరిగినది.రెసిడెన్సియల్ పాఠశాల ల ప్రాధాన్యత ను గుర్తించిన ప్రప్రథమ సంఘ సంస్కర్త గా పేరుగాంచిన అధికారి అని కొనియాడారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ రాజేశ్వరి, మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతి రావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పీడీ తో పాటు పలువురు ఉపాధ్యాయినిలు,మజ్జి ధినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.వివిద పోటీల్లో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు డివిఎంసి సభ్యులు.

### దసరా నాటికి అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులతో నూతన రూపాంతరం చెందాలి

ఆకర్షణీయమైన చిత్రాలతో పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

అనకాపల్లి జోన్ లో రోడ్డు విస్తరణ లో ఫుట్ పాత్ లపై ఆక్రమణ బడ్డిలను తొలగించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జోన్లో రోడ్లపై అస్తవ్యస్తంగా వినియోగంలో లేని కేబుల్ వైర్లను తొలగించి ఉపయోగములో ఉన్న కేబుల్ వైర్లను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలని కేబుల్ యాజమాన్యాలతో మాట్లాడి చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. గుండాల వీధి కళ్యాణ మండపాన్ని సందర్శించి కళ్యాణ మండపాన్ని సమావేశ మందిరంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జోనల్ కార్యాలయంలో వైయస్సార్ చేయూత, ఆసరా ఆర్థిక సహాయంతో మెప్మా డ్వాక్రా మహిళలు ఏర్పాటుచేసిన "ఆహా" క్యాంటీన్ ను డ్వాక్రా మహిళలచే కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ డ్వాక్రా మహిళలను అభినందిస్తూ నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, ఈ "ఆహా" క్యాంటీన్ ను ఎన్టీఆర్ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ వారికి సూచించారు. తదుపరి జోనల్ కార్యాలయంలో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో పాటు సంబందిత కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి అనకాపల్లి జోన్ లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరతగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జోనల్ కమీషనర్ రమణ, పర్యవేక్షక ఇంజనీర్ రామమోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, ఎ.సి.పి. ఝూన్సీ లక్ష్మి, సహాయక ఇంజనీర్ సుమిత్ర, టి.పి.ఒ. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### 'గగన్‌యాన్' మిషన్..

సాయంతో శ్రీహరికోట తీరానికి 10 కి.మీల దూరంలో బంగాళాఖాతంలో దిగేలా ఏర్పాట్లు చేశారు. భారత నౌకాదళంరు.సాయంతో దాన్ని రికవరీ చేస్తా క్రూ మాడ్యుల్‌తో కూడిన ఈ ప్రయోగాన్ని 'గగన్‌యాన్' సన్నద్ధతలో ఓ కీలక ఘట్టంగా 'ఇస్రో' అభివర్ణించింది. ఈ ఫ్లైట్ టెస్ట్‌లో.. దాదాపు పూర్తయిన గగన్‌యాన్ వ్యవస్థలనే వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందులో సత్ఫలితాలు సాధిస్తే.. 'గగన్‌యాన్' ప్రయోగం దిశగా మిగిలిన అర్హత పరీక్షలు, మానవరహిత మిషన్‌లకు రంగం సిద్ధమవుతుందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గగన్‌యాన్‌లో వినియోగించే అసలైన 'క్రూ మాడ్యుల్' ప్రస్తుతం అభివృద్ధి దశల్లో ఉంది. టెస్ట్ వెహికల్ (రాకెట్) సైతం చివరి దశలో ఉంది. 'టీవీ- డీ1'ని ఈ నెలాఖరులో పరీక్షించే అవకాశం ఉందని సమాచారం.


చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్ 1 ప్రయోగాల తర్వాత ఇస్రో అధికారులు గగన్‌యాన్‌ను విజయవంతం చేయడంపై దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఇద్దరు లేదా ముగ్గురిని భూమికి దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి తీసుకెళ్తారు. ఒకటి నుంచి మూడు రోజులపాటు వారిని అక్కడే ఉంచి తిరిగి భూమి మీదకు తీసుకొస్తారు. కక్ష్యలోకి వెళ్లిన వారిని తిరిగి తీసుకొచ్చే క్రమంలో భారతీయ సముద్ర జలాల్లో ల్యాండ్ చేస్తారు.

## చంద్రబాబుకు మద్దతుగా 'కాంతితో క్రాంతి'

బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి దీపాలు, కొవ్వొత్తులు, మొబైల్‌టార్చ్‌లు, టార్చ్‌లైట్లతో వెలుగులు ప్రదర్శించి సామూహిక నిరసన తెలపాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలను 'బాబుతో నేను' పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలని ఆయన కోరారు.

## జనసేన అధ్యక్షతన ఒక్కరోజు నిరాహార దీక్ష సక్సెస్

పొల్యూషన్ ను అరికట్టాలని కోరుతూ సుందరపు నిరాహార దీక్ష



పరవాడ :నేడు ఉదయం 8 గంటల నుండి 6 గంటల వరకు బొగ్గు, ఫ్లేయస్ కాలుష్యం సమస్య పైన లంకెలపాలెం జంక్షన్ లో నిరాహార దిక్ష ను జనసేన ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు, కళాసిలు, కార్యకర్తల సహకారంతో 79 వార్డు జనసేన సీనియర్ నాయకులు, మాతృమూర్తి కన్స్ట్రక్షన్ అధినేత సుందరపు శ్రీనివాస్ నిరాహార దీక్ష చేపట్టారు.. ఈయనకు మాజీ కార్పొరేటర్ దుల్ల రామ్ నాయుడు లక్ష్మి, పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి, మాజీ ఉపసర్పంచ్ బుగిడి గోవిందరావు, 79 వార్డు జనసేన నాయకులు సర్వసిద్ధి సన్యాసిరాజు, శివ, తాడి గోవిందు సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ మరియు అఖిలపక్ష నాయకులు తమ పూర్తి సంఘీభావం తెలియపరిచారు... ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ లంకెలపాలెం,దేశ పాత్రుని పాలెం, కన్నూరు, పేద ముసిడి వాడ,సబ్బవరం గ్రామ సమస్యలు పరిష్కారం నిమిత్తం 79 వ వార్డు జనసేన సీనియర్ నాయకులు సుందరపు శ్రీనివాస్ ఈ ఒక్కరోజు నిరాహార దీక్షను చేపట్టడం ఎంతో అభినందినీయమని కొనియాడారు.. ఈ బొగ్గు మరియు ఫ్లేయర్స్ లారీలు వల్ల ప్రజలందరూ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు... ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ బొగ్గు,ఫ్లాయాష్ లారీలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.P. 49/2023 in O.S. 320/2014

Between :
Konathala Radha ...D.Hr/Plaintiff
And
Smt. Bonam (Pentakota) Bangaruthalli ...J.Dr/Defendant

**NOTICE**

To,
**JDR/Defendant:**
**Smt. Bonam (Pentakota) Bangaruthalli,**
W/o. late BSVSRV Prasad, Hindu, aged about 39 years,
R/at. D.No.5-19/2, Pentakotavari Veedhi,
Yellapuvanipalem, Gopalapatnam, Visakhapatnam.
Presently R/at D.No.14-165-3/3, MCS Colony,
China Mushidiwada, Pendurthy, Visakhapatnam.

Please take notice that the above named D.Hr/plaintiff has instituted the above E.P. against the J.Dr for attachment of salary under Order 21 Rule 48 of CPC and the matter stands posted to **31-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate **on 31-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**K. DEMUDU (BABU),** Advocate
D.No.38-4-54, Marripalem,
Visakhapatnam-18, Cell: 9948090824.

IN THE HONOURABLE COURT OF THE ADDL. DISTRICT JUDGE COURT S.C & S.T (POA) AT VIZIANAGARAM
O.S. 6/2017

Between:
Bobbili Konda babu .... Plaintiff
And:
Gude Gangulu @ Tata Rao and Others .... Defendants

**SUMMONS**

To
**Gollu Vijay Kumar**
S/o. Rama Chandrudu
D.No. 37-10-99, Murali Nagar, Ayyappanagar,
Industrial Estate, Visakhapatnam Dist.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you and the matter stands posted to **20-10-2023** for your appearance you are hereby summoned to appear before the Honourable Court either in person or through duly instruted advocate on **20-10-2023 at 10.30 A.M** in the above court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
( By Order of the Honourable Court )
**CH.R.CH. PRASAD**
**ADVOCATE**
KOTHAVALASA, VIZIANAGARAM DIST
CELL : 9440070170.

# ఆటోమొబైల్ హబ్ గా విశాఖ

- సాగర్ తీరాన వైజాగ్ ఆటో ఎక్స్ పో
- కొలువుతీరిన 20 బ్రాండ్ల కార్లు, బైకులు
- వాహన కొలుగోలుదారులకు ప్రత్యేక దసరా డిస్కౌంట్ ఆఫర్లు
- ఎక్స్ పోను ప్రారంభించిన ఏయు విసి ఆచార్య ప్రసాద్ రెడ్డి





విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖ నగరం ఆటోమొబైల్ హబ్ గా మారిందని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి అన్నారు. విశాఖ సాగర తీరాన వైజాగ్ ఆటో ఎక్స్ పో ఘనంగా ప్రారంభమైంది. బీచ్ రోడ్ లో గల విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ వద్ద రెండు రోజులపాటు జరుగునున్న ఈ ఎక్స్ పోను శనివారం ఉదయం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయనతోపాటు రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ కూడా ప్రారంభోత్సవంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలన రాజధానిగా మారుతున్న క్రమంలో ఇలాంటి ఎక్స్ పోలు జరుగుతుండడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ముంబై, ఢిల్లీ ,బెంగళూరు వంటి మహానగరాల్లో ఈ తరహా ఎక్స్ పో లు జరుగుతుంటాయి అని అన్నారు. ప్రముఖ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ గడిచిన పదేళ్లుగా విశాఖపట్నంలో అన్ని బ్రాండ్ల కార్లు, బైకులు కంపెనీల ఉత్పత్తులను ఒకే చోటకు చేర్చి వాహన కొనుగోలుదారులకు ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్లు వచ్చేలా ఈవెంట్ చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఆటో ఎక్స్పోలో మారుతి, హుండాయ్, టాటా, టయోటా, మారుతీ నెక్స, మహేంద్ర, సిట్రాన్ తదితర కారులు కంపెనీలు టీవీఎస్, సుజుకి, కవాసకి, హెూండా బిగ్ వింగ్ వంటి బ్రాండ్ బైకులు ఈ ఎక్స్ పోలో కొలువు తీరాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం ఆటోమొబైల్ హబ్ గా మారిందని ప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అనంతరం రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగం మూలంగా ప్రభుత్వానికి టాక్స్ ల రూపంలో ఎంతో ఆదాయం వస్తుందన్నారు. విశాఖపట్నంలో అన్ని ఆటోమొబైల్ కంపెనీలు ఎంతో ఆరోగ్య కరమైన వాతావరణంలో వ్యాపారాలు కొనసాగిస్తున్నాయన్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు ప్రకారం ఆటోమొబైల్ కంపెనీలు చేస్తున్నాయన్నారు. నూతన వాహన కొనుగోలుదారులకు ఈ తరహా ఎక్స్పోలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నెగంటి విజయ మోహన్, ప్రముఖ పాత్రికేయులు, విజన్ పత్రిక ఎడిటర్ ఎస్ ఎస్ శివశంకర్, జాతీయ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.




# మైక్రోప్లాస్టిక్స్‌పై శిక్షణ తరగతులు ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో మైక్రో ప్లాస్టిక్స్ ఇన్ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ అంశంపై మూడు రోజుల శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు తరగతులను ప్రారంభించారు. యూరోపియన్ కమీషన్ అందించిన ప్రాజెక్టులో భాగం గా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. మెత్తం 25 మంది పరిశోధకులు, అధ్యాప కులు, సహాయ ఆచార్యులు, మత్స్యశాఖ, జీవీఎంసీ అధికారులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణలో భాగంగా ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ మానవ జీవనానికి మెరైన్ ఎకోసిస్టమ్ ఎంతో అవసరమని, ప్లాస్టిక్ కాలుష్యం నుంచి దీనిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.జానకీరామ్, డాక్టర్ కె.ఉమాదేవి, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు వ్యాపార భాగస్వాముల సలహాలతో త్వరలోనే మ్యారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ ఏర్పాటు

- 90 ఏళ్ల పోర్టు ప్రయాణంలో ఫోటోలు, వివరాలు ఏర్పాటు
- సిబ్బందిలో నైపుణ్యాన్ని పెంచేందుకు పోర్టు స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ తో మమేకం
- 90వ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు
- మీడియాకు పూర్తి వివరాలు తెలియజేసిన పోర్టు కార్యదర్శి టీ.వేణుగోపాల్




విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నం పోర్టు అథారిటీ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని పోర్టు వ్యాపార భాగస్వాములు, ఉద్యోగుల మధ్య పోర్టు గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ డాక్టర్ ఎం అంగముత్తు (ఐఏఎస్) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా చైర్మన్ డాక్టర్ అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు అభివృద్ధికి పలు సూచనలు చేశారు. త్వరలోనే పోర్టు వ్యాపార భాగస్వాముల సలహాలతో మ్యారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ కాంప్లెక్స్ సందర్శనకు విశాఖపట్నం ప్రజలకు కూడా అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కాంప్లెక్స్ లో డిజిటల్ లైబ్రరీ తో కెఫెటేరియాతోపాటు పరిశోధనకు అవసరమైన మంచి వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు. 90 ఏళ్ల కాలంలో పోర్టులో వినియోగించిన వస్తువులు, పురాతన వస్తువులతో పాటు 90 సంవత్సరాల పోర్టు ప్రయాణాన్ని తెలిపే విధంగా ఫోటోలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కాంప్లెక్స్ ను బీచ్ కి అభిముఖంగా నూతనంగా నిర్మించిన కంటైనర్ టెర్మినల్ను కలిపే విధంగా ఏర్పాటు చేస్తామని దీనితోపాటు పోర్టు కార్యకలాపాలు సాధారణ ప్రజలు కూడా తెలుసుకునే విధంగా రాస్ హిల్స్ పైన కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. ఏటా 135 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యాన్ని పోర్టు కలిగి ఉన్నదని ప్రస్తుతం యాంత్రికరణ, వేగంగా సరుకు తరలింపు పై దృష్టి సారిస్తోందని తెలిపారు. ఉద్యోగులలో నైపుణ్యాన్ని పెంచేందుకు పోర్టు స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ తో మమేకం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోర్టు వ్యాపార భాగస్వాములు పోర్టుతో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరు వేసు కున్నారు. కోర్టు అభివృద్ధికి చైర్ పర్సన్ తీసు కుంటున్న చర్యలను ప్రశంసించిన వారు ఈ అభివృద్ధిలో తాము భాగస్వాములము అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే, చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్ స్వామి, విభాగాధిపతులు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పై వివరాలను మీడియాకు పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ వెల్లడించారు.






# 28 వ రోజు నిరాహార దీక్షా శిబిరాన్ని నిర్వహించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కోరాడ రాజబాబు



భీమునిపట్నం : విజయ భాను న్యూస్ భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో . తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ భీమిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 28 వ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నియోజకవర్గ 1,2,3,4 వార్డుల నాయకురాలతో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గంట్రెడ్డి రమేష్ 1,2,4 వార్డుల పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు బడిగింటి నీలకంఠం పాసి నర్సింగ రావు గజ్జి రాజు దేవుళ్ళు నరవ రామారావు విశాఖ మోటూరి కనక రత్నం పాసి త్రినాథ్ కుమార్ జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ గుండు చిన్న బాబు మరుపిల్ల రాజేంద్రప్రసాద్ సోడిపల్లి జయశంకర్ సాయి ఒకటో వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద ఊళ్ళ దుర్గారావు మారోజు సంజీవ్ కుమార్ కనకల అప్పలనాయుడు కొక్కిరి అప్పన్న మూడవ వార్డు తెలుగు యువత కార్యదర్శి కంచర్ల కామేష్ వాసుపల్లి వంశీ తదితరలు పాల్గొన్నారు.

# 2వ వార్డు సత్యనారాయణ స్వామి కొండ ప్రాంతంలో పర్యటించిన భీమిలి జోనల్ కమిషనర్ రాము

భీమునిపట్నం : విజయభాను న్యూస్ మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో సత్యనారాయణ స్వామి కొండ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యను వార్డు నాయకులు అవంతి కి చెప్పడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా మూతబడి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను పడగొట్టి, ఆ ప్రాంగణమంతా చిన్న పార్క్ మాదిరిగా చేయాలని, ఇన్నాళ్లుగా చుట్టుపక్కల ఉన్న వారంతా ఆ ప్రాంగణంలో చెత్తాచెదారం వేయడం వలన అపరిశుభ్రంగా ఉందని, దానివలన దోమలు, తో చిన్నపిల్లలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము వార్డులో పర్యటించి పరిశీలించారు.

త్వరలో ఈ సమస్యనుపరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సెక్రెటరీ చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, కంచుబోయిన వెంకట్రావు, బీసీ సెల్ సెక్రెటరీ తెడ్లపు అప్పలరాజు, జగన్నాథ ఎల్లాజీ, సీనియర్ నాయకులు చెట్ల ఎల్లయ్య రెడ్డి, వుడికిల శ్రీరామ్ మూర్తి, నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు వార్డు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంపద కేంద్రీకరణ

భారత్‌లో కనీసం రూ.8 వేల కోట్ల పైబడి సంపద కలిగివున్నవారి సంఖ్య 169కి పెరిగినట్లు అమెరికా మ్యాగజైన్ ఫోర్బ్స్ గురువారం నాడు వెల్లడించింది. గతేడాది 166 మంది బిలియనీర్లు ఉండగా వారి సరసన మరో ముగ్గురు చేరారు. ప్రపంచం ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతున్న సమయంలో ముంచుకొచ్చిన కోవిడ్ విపత్తు ప్రజలను కష్టాల కడలిలోకి నెట్టేసింది. ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్న ధరాఘాతాలకు బలైపోయి ప్రజల ఆదాయాలు అంతకంతకూ క్షీణించిపోతుంటే కుబేరుల సంపదతో పాటు సంఖ్య కూడా పెరగడం అసమానతల తీవ్రతకు అద్దం పడుతోంది. చమురు, టెలికాం వంటి పరిశ్రమల్లోనే కాకుండా చిల్లర వ్యాపారాలను సైతం ఛిద్రం చేసి సర్వం తానే విక్రయించి లాభాలను టోకుగా ఆర్జిస్తున్న రిలయన్స్ గ్రూపు అధినేత ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రూ.ఏడున్నర లక్షల కోట్ల సంపదతో దేశంలో అగ్రస్థానంలోనూ, ప్రపంచంలో 11వ స్థానంలోనూ నిలిచారు. ఆ తర్వాత స్థానంలో బిజెపికి ఆప్తుడైన గౌతం అదానీ రూ.నాలుగున్నర లక్షల కోట్ల సంపదతో ప్రపంచ ర్యాంకింగ్‌లో 23వ స్థానాన్ని దక్కించుకున్నారు. అదానీ గ్రూపు సంస్థల అక్రమాలను హిండెన్‌బర్గ్ నివేదిక బహిర్గతం చేసిన నేపథ్యంలో ఆయన సంపద క్షీణించినట్లు కనపడినా..ఇప్పటికీ దేశ సంపన్నుల జాబితాలో ఆయనదే రెండోస్థానం. టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ 240.7 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే అగ్రగామిగా రికార్డుకెక్కారు. ఫోర్బ్స్ సంపన్నుల జాబితాల్లో చోటు దక్కించుకోవడమంటే ఆ మేరకు ప్రజల సంపదను దోపిడి చేయడమేనన్న ప్రగతిశీల ఆర్థిక వేత్తల విశ్లేషణలు అర్థమంతమైనవి. కోవిడ్ లాంటి విపత్తు సమయంలోనూ శతాధిక కోట్లు ఆర్జిస్తున్నవారి సంపద పెరిగిపోతుండటమే దీనికి నిదర్శనం. ఒకే సమయంలో పేదలు ధరా భారాలతో, కష్టాల కడగండ్లతో కకావికలమవుతుంటే సంపన్నుల ఆస్తులు మాత్రం కొండల్లా పేరుకుపోవడానికి కారణం పాలకులు అమల్జేస్తున్న వినాశకర విధానాలే.

మనదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్థిక అసమానతలు గతంలో కంటే మరింతగా పెరుగుతూ వస్తున్న సంగతి విదితమే. నింగి, నేలా తేడా లేకుండా సర్వ సంపదలనూ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుండటంతో కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో సంపద కేంద్రీకృతమవుతోంది. భారతదేశ మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద కేవలం 1 శాతం జనాభాకు సమానమైన కుబేరుల ఇళ్లలో మూలుగుతోందని ఈ ఏడాది ప్రారంభంలోనే ఆక్స్‌ఫామ్ సంస్థ నివేదించింది. ఈ శతకోటీశ్వర్లు కంటే వస్తువులు, సేవల కోసం పేద ప్రజలే అధికమొత్తంలో పన్నులు చెల్లిస్తున్నారని ఆ సంస్థ కుండబద్దలు కొట్టింది. పేదరికంలోని 50 శాతం మంది దగ్గర కలిపి..మొత్తం సంపదలో కేవలం 3 శాతమే ఉందంటే అసమానతల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

దేశంలో శతాధిక కోటీశ్వరుల్లో మొదటి 10 మంది సంపదపై 5 శాతం, లేదా తొలి వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను విధించడం ద్వారా ఆ మొత్తంతో దేశంలో విద్యకు దూరమైన పిల్లలందరినీ తిరిగి పాఠశాలలకు పంపవచ్చునని ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నా..ఆ ఘోషలేవీ కేంద్ర ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు. దేశంలోని కుబేరులపై కనీసం ఒకసారైనా కేవలం 2 శాతం పన్ను విధిస్తే..దాని వల్ల మూడేళ్ల పాటు దేశంలో పోషకాహారలోపం లేకుండా చేయడానికి అవసరమైన నిధులు సమకూరుతాయి. కార్పొరేట్ దిగ్గజాల అడుగులకు మడుగులొత్తుతూ వారి సేవలో పునీతమౌతున్న మోడీ సర్కార్‌కు ఈ సోయి లేకపోయింది. కుబేరులు ఎన్నికల బాండ్ల ద్వారా కుమ్మరిస్తున్న సొమ్ముతో ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను కూల్చివేయడం, లేదా వేధింపులకు గురి చేయడం, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటం ద్వారా బిజెపి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తోంది. ప్రజా వ్యతిరేక విధానాలను అమల్జేస్తున్న బిజెపిని, దానికి వంతపాడుతున్న పార్టీలను నిలదీసేందుకు ప్రజల దృష్టిని జాతి, మత విభేదాల వైపు కాకుండా దేశాభివృద్ధికి అవలంబించాల్సిన ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాల వైపు మళ్లించాల్సిన అవసరముంది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేనట్టే

## - ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ పాల్



ద్వారకానగర్ (విజయభాను న్యూస్): విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేనట్టే అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ పేర్కొన్నారు. ఆయన ఆశీల మెట్ట ప్రజాశాంతి పార్టీ కార్యాలయం లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా మూడు కేబినెట్ సమావేశాల తరువాత అదానీ వొప్పించడం తో తెలుగు వారి సత్తా చాటుకున్నం అని పాల్ పేర్కొన్నారు. తాను, జే డి లక్ష్మి నారాయణ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేశాము అని గుర్తు చేశారు. బీజేపీ ఎం పి జీ వీ ఎల్ నరసింహా రావు స్టీల్ ప్లాంట్ అప్పుడే ప్రైవేటీకరణ జరగదు అని ప్రకటించారు అని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ విలువ 8.20 లక్షల కోట్లు అని గుర్తు చేశారు. తాను విశాఖ ఎం పి కాకపోతే వచ్చే ఏడాది మార్చి తరువాత ప్లాంట్ అమ్మేస్తా రు అని పేర్కొన్నారు. ఢిల్లీ లో స్టీల్ ప్లాంట్ మీద చర్చలు ఫలించాయి అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేనట్టే అన్నారు.

లోకేష్ ఢిల్లీ లో వున్నా బీజేపీ పెద్దల అపాయింట్ మెంట్ దొరక లేదు అని ఎద్దేవా చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా, ప్యాకేజీ, పోలవరం తీసుకు రాలేక పోయారు అని విమర్శించారు. సీఎం జగన్ పై కూడా కేసులు వున్నాయి అని ఆయన గుర్తు చేశారు. మీడియా సమావేశంలో పార్టీ విశాఖ పార్లమెంట్ ఇంఛార్జి యేసు పాదం కూడా పాల్గొన్నారు.

# విశాఖలో ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు త్వరలో ఇళ్ల స్థలాల కేటాయింపు

**- విశాఖ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు హామీ ఇచ్చిన వైవి సుబ్బారెడ్డి**

**- ఇళ్ల స్థలం కేటాయింపుతో పాటు బ్యాంకు ఋణం ఇప్పించాలని కోరిన సొసైటీ సభ్యులు**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖ జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తామని ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి ఇన్చార్జ్ వై వి సుబ్బారెడ్డి తెలియజేశారు ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుముఖంగా ఉన్నారని ఆయన తెలిపారు. విశాఖ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఎండాడ వద్ద ఉన్న వైసిపి కార్యాలయంలో వై వి సుబ్బారెడ్డి ని కలిసి ఇళ్ల స్థలాల కోసం వినతి పత్రం సమర్పించారు. విశాఖలో ఉన్న అక్రిడేట్ జర్నలిస్టులు మరియు నాన్ అక్రిడేట్ జర్నలిస్టులు కూడా స్థలాలు కేటాయించాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టామని త్వరలో సుబవార్త వింటారని వివరించారు 2005లో ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరించారని అలాగే 2006 నుండి 2023 వరకు ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదముద్ర వేశారని ఆయన వివరించారు. అక్రిడేట్ జర్నలిస్టులకు స్థలాలను కేటాయిస్తామని, నాన్ అక్రిడేట్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించటానికి ప్రణాలిక సిద్ధంచేస్తున్నామని . స్థలాల కోసం విశాఖ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా చేయాలని ఆయన సూచించారు. సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఎల్జి నాయుడు కార్యదర్శి ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. అందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్టులకు ఐదు సెంట్ల స్థలంతో పాటు దానికి అయ్యే ఖర్చు బ్యాంకు రుణం ద్వారా ఇప్పించాలని వైవీ సుబ్బారెడ్డికి తెలియజేశామని చెప్పారు. స్థలం కేటాయిస్తే దానికి నిధులు బ్యాంకు ద్వారా 80 శాతం ఋణ సదుపాయం కలిపించడం జరుగుతుందని తెలిపారు. గురుద్వార లోని స్మార్ట్ ఇన్ హొటల్లో ఆదివారం నాడు సభ్యత్వ నమోదు జరుగుతుందని తెలిపారు. వై వి సుబ్బారెడ్డి ని కలిసిన వారిలో ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాసురావు,జాయింట్ సెక్రెటరీ నందకుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూపతి జార్జ్ తదితరులు పాలుగున్నారు.

# కవి సమయం

## శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంద్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# శారదా సుబ్రమణీయంకి డి లిట్ తో సత్కారం

## – కళాభారతి ట్రస్టీ రాంబాబు



డాబా గార్డెన్స్ ( విశాఖ దక్షిణ) ప్రముఖ కర్ణాటక, శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, పేరు గాంచిన గాయని డాక్టర్ గుమ్ములూరి శారదా సుబ్రమణీయంని డి లిట్ పురస్కారం అంద జేశారు అని కళాభారతి ట్రస్టీ రాంబాబు తెలిపారు. ఆయన డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆమెకు సెప్టెంబరు 15న, ఐ టి ఎం యూనివర్సిటీ వారి స్నాతకోత్సవ సందర్భంగా, చత్తీస్ ఘుడ్ రాష్ట్ర రాజధాని రాయపూర్ లో గవర్నరు విశ్వభూషణ్ హరిచందన్ , పద్మ విభూషణ్ డాక్టర్ ఆర్. చిదంబరం (మాజీ డైరక్టర్ బాబా పరమాణు పరిశోధక సంస్థ – బార్క్ ( ముంబాయి) ఐ టి ఎం యూనివర్సిటీ, అధ్యక్షుడు , విశ్వ విద్యాలయ కులపతి డాక్టర్ పి. వి. రమణ, ఉపకులపతి డాక్టర్ సుమేరు సింగ్ సమక్షంలో గుమ్ములూరి శారదా సుబ్రమణియం కు డి లిట్ అవార్డు ప్రదానం చేసి సత్కరించారు అన్నారు. కర్ణాటక సంగీతానికి, డాక్టర్ నేదునూరి కృష్ణమూర్తి పరంపరలో అధిక ఖ్యాతి గాంచిన శారద సేవలను, వారి తండ్రి ఐ వి ఎల్ శాస్త్రి స్థాపించిన 'సంగీత జనకులం' లో ఉచిత సంగీత పాఠశాలను అద్వితీయంగా నడుపుతూ బాల, యువ గాయక గాయకి మణులకు తర్ఫీదు ఇస్తూ ఆ సంగీత శారదాంణుకు చేస్తున్న సేవలనూ గుర్తించి ఇచ్చిన అవార్డు డి.లిట్ విశ్వవిద్యాలయాలు గౌరవ పూర్వకంగా ఇచ్చే అవార్డు అన్నారు. ప్రదానాలలో అపురూపంగా ఇచ్చే గుర్తింపు ఇది. ఐ టి ఎం విశ్వవిద్యాలయ డైరక్టర్ జనరల్ లక్ష్మీ మూర్తి పరిచయ వాక్యాలతో ఆరంభమైన సభలో ఐ టి ఎం విద్యాసంస్థల ఉపాద్యకుడు (ముంబై) ఆచార్య ఆర్ ఎస్ ఎస్. మణి స్వాగతోపన్యాసం చేసారు. స్నాతకోత్సవ లాంచనాలతో, రాంభట్ల నృశింహ శర్మ వ్రాయబడిన గీతం, కార్యాయని స్వరం లో జాలు వారిన ఈ ఆహ్వాన గానం శారదా సుబ్రమణియం సంగీత కళా వికాస ప్రతిభకు పట్టం కట్టే ఆహుతులని అలరించింది. స్నాతకోత్సవ కార్యక్రమాలలో ఒక భాగంగా స్థానిక తెలుగు, తమిళ, కన్నడ సమాజాలు ఉమ్మడిగా యేర్పాటు చేసిన "సంగీత సమర్పణం" ప్రోగ్రాము అద్భుతంగా రాణించింది. ఐదు భాషలలో శారద గానానికి వయొలిన్ డాక్టర్ శ్రీరామ మూర్తి (డైరక్టర్, కమలా మ్యూజిక్ అకాడెమీ, రాయపూర్), జ. అప్పలస్వామి (మృదంగం ), ధనంజయ (తబలా – విశాఖ), పవన్ కుమార్ (కీబోర్డ– విశాఖ) సహకారించగా శ్రోతలు మంత్రముగ్ధులైనారు. ఈ మధ్య కాలంలో రాయపూర్ లో కర్ణాటక సంగీత కార్యక్రమం జరగటం ఇదే మొదటి సారి. వినోద్ పిళ్లై (కేరళ సమాజం అధ్యక్షుడు). జ. స్వామి (ఆంధ్ర సమాజం అధ్యక్షుడు), యెన్, శ్రీనివాస్ (సెక్రెటరీ, తెలుగు వెల్ఫేర్ సమితి), డాక్టర్ శ్రీకాంత్ రావు, డాక్టర్ పేలా (తమిళ సమాజం) ప్రభృతుల సహకారంతో ఈ సంగీత కచేరి సంపన్నమైంది. శ్రోతలు రాయపూర్, దుర్గ, ఖిలై, ఇంకా పలువురు ప్రవాసాంధ్రులు అధికసంఖ్యలో పాల్గొని ఆనంద సంభరితులై శారదని అభినందించారు అన్నారు.

శారద మాట్లాడుతూ, వయసు, చదువు తో సంబంధం లేకుండా అందరూ సంగీతం నేర్చుకోవాలి అని కోరారు. మీడియా సమావేశంలో శారద భర్త జీ వీ సుబ్రహ్మణ్యం, సోదరిమనులు సరస్వతి విద్యార్థి, లక్ష్మి పాల్గొన్నారు.

# సంకీర్తన

## అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## శివలింగారాధన ఫలితం!



పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి




రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు సూచించారు. శనివారం రాజాం మండలం అంతకాపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడారు. శిబిరాలుకు వస్తున్నవారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అన్ని రకాల వైద్య పరిక్షలు చేయాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజలు ఈ శిబిరాలు వినియోగించుకోవాలని, ఉచితంగా మందులు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్శింహులు, స్థానిక సర్పంచ్ వాకముల్ల చిన్నంనాయుడు, వైద్యులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ నరేంద్ర, ఎంపీడీఓ బాసూరీ శంకరరావు, తహశీల్దార్ ఎస్ కే రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక పత్ర ద్రావణం తయారీపై అవగాహన



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మండలం కొఠారి పురం గ్రామంలో పదిమంది రైతులకు సామూహిక పత్ర ద్రావాణ తయారీని ప్రకృతి వ్యవసాయం ఎన్ఎఫ్ఏ రేఖ, మాష్టర్ ట్రైనీ కిరణ్ కుమార్ లు వివరించారు. శనివారం గ్రామంలో రైతులకు వేప, కానుగా, ఉమ్మెత్త ,జిల్లేడు ,మారేడు, వెదురు ,వావిలాకు, రావి ,మందార, కలబంద ,తూటి కాడ ఆకులు ,తులసి ,అత్తా కోడల్లాకు ,వెంపలాకులతో పత్ర ద్రావణాన్ని తయారీ చేసి పంటలకు వేసే విధానం వెల్లడించారు. పంటలపై ఈ ద్రావణం పిచికారి చేయడం వల్ల మొక్క ఎదుగుదలకు శిలీంద్ర నాసినిగా చీడపీడల నివారణకు మూడు విధాలుగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వన్ పి రమాదేవి, ఐ సి ఆర్ పి లు టి అరుణ, కే లక్ష్మి, మహిళలు రైతులు పాల్గొనడం జరిగినది.

# ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలు



కాకినాడ, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి.. వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం ఉదయం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ఆయా శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి.. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీ, సీజనల్ వ్యాధుల నివారణ, ఫీవర్ సర్వే వివరాలుబీ మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ, పాఠశాల విద్యా శాఖల కార్యకలాపాలు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, హౌసింగ్ నిర్మాణ పనులు పురోగతి, గ్రామ వార్డు సచివాలయాల అర్జీల పరిష్కారం, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం సమావేశంలో జిల్లాలో జగనన్న సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ వైద్య అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలని లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిదన్నారు. గ్రామీణం, పట్టణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో సక్రమంగా ప్రజలందరికీ వైద్య సేవలు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా మరింత విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు క్షేత్రసాయిలో ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ సిబ్బందిని సమన్వయం చేసుకుని పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

విద్యా శాఖకు సంబంధించి మనబడి నాడు-నేడు పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నూరు శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, సీపీవో పి.త్రినాథ్, డీఎంహెచ్ఓ డా. జె.నరసింహనాయక్, డీఐవో డా.కె.రత్నకుమార్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డీఈవో జి.నాగమణి, డీపీవో ఆర్. విక్టర్, హౌసింగ్ పీడీ బి సుధాకర్ పట్నాయక్, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి శ్రీనివాసరావు, నైపుణ్య శిక్షణ అధికారి హరిశేషు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, ట్రాన్స్ కో ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవో తదితరులు హాజరయ్యారు.



రాజమండ్రిలో నారా భువనేశ్వరి అమ్మలోకేష్ బాబు మన ధైర్యాన్ని పాలుపంచుకోవడం జరిగినది దక్షిణ నియోజకవర్గం నుండి రాష్ట్రటీడీపీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయ నరసింహాచారి బోట్ల పరదేశి యాదవ్ మజ్జి తిరునాదరావు గరికినప్రతాప్ చింతపల్లిపోలరాజు. పు కల్లఅప్పన్న కలిసి పార్టీ తరపున సంఘీభావం తెలియజేయడం జరిగినది

## ఇండియాలో నెంబర్ వన్ సీఈఓ లో ఒకరు గా లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు చావాలి



పరవాడ:- భారతదేశంలోనే నెంబర్ వన్ సీఈఓ లో ఒకరుగా లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు చావా సత్యనారాయణకు అవార్డు లభించింది.. ఈయన్ను పలు కంపెనీల వ్యవస్థాపకులు మరియు లారస్ ల్యాబ్స్ ఎంప్లాయిస్ అభినందించారు..

# అభివృద్ధి జగనన్న ద్వారానే సాధ్యం

- విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక సిఎం జగన్
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్యం వస్తే వాలంటరీ సహాయంతో వైద్యనిపుణుల ద్వారా సమస్య పరిష్కరించే విధంగా జగనన్న ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. రైల్వే న్యూ కాలనీ యూపీ.హెచ్.సి, ఎంటీసీ పాలెం నిర్వహణలో 42 వార్డు అలాగే 41 వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తిలకించారు. అనంతరం స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన వివిధ వైద్య స్టాళ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ ఊహకి కూడా అందని విధంగా రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష జరుగుతుందన్నారు. దార్శికత కలిగిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, రెండు లక్షల 50 వేల వాలంటరీ వ్యవస్థ ద్వారా 50 వేల మంది సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది, జీవీఎంసీ, కలెక్టరేట్ సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి అవసరమైన వారికి మంచి వైద్యం అందంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశం అన్నారు. ఆరోగ్యాన్ని సంరక్షించుకునే స్తోమత లేక ఉన్న పేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవుడల ఆదుకుంటున్నారని కొనియాడారు. షుగరు, బిపి థైరాయిడ్, కంటి, వైద్య పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు, తదితర ముఖ్యమైన వైద్య పరీక్షలు చేసి మన తల్లిదండ్రుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్లో వైద్యానికి రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఆ బాధ్యత జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్నారన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వైద్యాన్ని కూడా పొందాలంటే తమ దృష్టికి తీసుకువస్తే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉచితంగా అందించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. తాను చనిపోయిన ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా ఉండాలన్న ఆశయాన్ని తామంతా ఆయనతో కలిసి ప్రజలకు సుపరిపాలన అందిస్తామని అన్నారు. అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ...

ఎక్కువ మంది ప్రజలకు వైద్య క్యాంప్ లు ఉపయోగపడేలా ప్రతి నాలుగు సచివాలయాలకు ఒక క్యాంపు, నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విభిన్న వైద్య నిపుణులతో మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామన్నారు.

కార్పొరేటర్ వైద్యం అందుకోవాలంటే

గంటల తరబడి లైన్ లు అధిక మొత్తంలో ఖర్చు ఉంటాయన్నారు. ఇప్పుడు జగనన్న సురక్షతో ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా ప్రజల కు చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ లు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష" ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కార్పొరేటర్ వైద్యం అందించేందుకు పెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

# రాష్ట్రంలో జగనన్న సురక్ష ద్వారా కోటి 50 లక్షల కుటుంబాలకు వైద్య సేవలు

**ఎమ్మెల్సీ కుంభ రవిబాబు**



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి బీజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో కోటి 60 లక్షల కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబు తెలిపారు. మండలంలోని కాశీపట్నం గ్రామంలో జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష కార్యక్రమాన్ని ఆయన లాంఛరంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా సురక్ష శిబిరాన్ని పరిశీలించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి అధ్యక్షతన జరిగిన సభలో స్థానిక గిరిజనులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అదేవిధంగా పూర్తిస్థాయిలో ఆరోగ్యశ్రీ అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు గ్రామాలకే చేర్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం జగనన్న సర్కార్ ఆసుపత్రులను ఆధునికరించడంతోపాటు పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని అందుబాటులోకి తీసుకొని వచ్చారని ఆమె తెలిపారు. వివిధ రకాల పరీక్షలను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించి దానికి తగ్గ వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. ఎక్కువగా క్షయ వ్యాధి కేసులు నమోదవుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పరీక్షలను నిర్వహించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యులు రామలక్ష్మి లిల్లీ సురేష్ వైఎస్ఆర్సిపి నాయకులు శెట్టిఆనంద్ రేగబోయిన స్వామి ,అప్పారావు షేక్ మదీనా , ఎంపీడీఓ హర్షిత్ ,తహసీల్దార్ రాంబాయి ,డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## భాగస్వాములకు 'డ్యూరో లెజెండ్' లో సత్కారం

విశాఖపట్నం, అక్టోబర్ 7, 2023: భారతదేశ ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీ సంస్థలలో ఒకటైన డ్యూరోప్లై 'డ్యూరో లెజెండ్' కార్యక్రమంలో దక్షిణ భారతదేశానికి చెందిన నైపుణ్యం కలిగిన భాగస్వాములను సత్కరించింది. ఈ సందర్భంగా డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ డ్యూరోప్లై ఒక బ్రాండ్‌గా ప్రీమియం నాణ్యతకు పర్యాయపదంగా మారిందన్నారు. డ్యూరోప్లై పెనవేసుకున్న వినూత్న సంస్కృతి మా పూర్తి దృష్టిని కొనుగోలుదారులకు ఉత్తమ ఉత్పా దనలను అందజేసేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు.

# ఇక స్కాటెగ్జిట్...?


బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందోళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.

ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వేళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్స్‌లర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.


2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.



# గుండెలో మంట, ఎసిడిటి నివారణకు మార్గాలు

ప్రస్తుత రోజుల్లో వయస్సుతో పనిలేకుండా హఠాత్తుగా వచ్చే అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. అందులో గుండెకు సంబంధించిన సమస్యలే అధికం. గుండెల్లో మంట అనేక కారణాల వలన కలుగవచ్చు ప్రాథమిక నిర్ధారణ అదనపు చిహ్నాలు, లక్షణాలమీద ఆధారపడి ఉంటుంది. గుండె మంట వలన వచ్చే చాతీ నొప్పి 'మండే' అనుభూతిని కలిగిఉంటుంది. బాగా వేయించిన ఆహారాలు అనేక సమస్యలు తెస్తాయి. వాటిలో గుండె మంట ఒకటి. తరచుగా వేపుడు ఆహారాలు తింటే ఛాతీలో కిందిభాగంలో మంట వస్తుంది. అది పొట్టకు కూడా వ్యాపిస్తుంది. దీనినే గుండెమంట అంటారు. గుండె మంట తరచుగా వస్తూంటే, సమస్యలు ఎక్కువవుతాయి. అటువంటి సమస్యలు రాకుండా వేపుడు ఆహారాలు తగ్గించి, ఉడికించిన ఆహారం తినాలి. ఇది సాధారణంగా రాత్రి భోజనం తరువాత వస్తూ వుంటుంది. ఈ మంట పడుకున్నప్పుడు కానీ, వంగినప్పుడు కానీ ఎక్కువవుతుంది. ఇది గర్భవతి మహిళలలో కూడా సాధారణంగా వస్తూంటుంది. ఇది ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడంవలన, లేదా కొన్ని మసాలాలు, అధిక క్రొవ్వు శాతం లేదా అధిక ఆమ్ల శాతం కల ప్రత్యేక ఆహారపదార్థాలను తీసుకోవడంవలన కూడా వస్తుంది. ఒకవేళ చాతీ నొప్పి గుండెల్లో మంటగా నిర్ధారించబడితే అపుడు దానిని నిర్ధారించుకోవడం కోసం మరి కొన్ని పరీక్షలకు వెళ్ళవలసి ఉంటుంది. గుండెల్లో మంట లేదా చాతీ నొప్పి తిన్నా లేదా త్రాగిన తరువాత మింగడానికి ఇబ్బంది పడుతూవుంటే ఇది ఆహార గొట్టపు అసౌకర్యాన్ని సూచిస్తుంది. పైరోసిస్ లేదా ఆమ్ల అజీర్ణం గా పిలువబడే గుండెలో మంట అనేది గుండెలో, ఛాతి ఎముకకి సరిగ్గా వెనుక లేదా ఎపిగాస్ట్రియంలో మండే అనుభూతి వంటిది. ఈ నొప్పి తరచుగా ఛాతిలో మొదలయి మెడ, గొంతు, లేదా దవడ వైపుకి ప్రాకుతుంది. గుండెల్లో మంట సాధారణంగా గ్యాస్ట్రిక్ ఆమ్ల చర్యలతో కలిసి ఉంటుంది, ఇది గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి ప్రధాన లక్షణం. అలాగే ఇది ఇషేమిక్ గుండె జబ్బు యొక్క లక్షణం కూడా, అందుకే చివరకు చెప్పాలంటే గుండెల్లో మంట ఒక్కొక్కపుడు ప్రాథమికంగా తప్పుడు వ్యాధి నిర్ధారణకి కూడా దారితీస్తుంది. ఛాతీలో మంట పుడితే ఇది గుండెనొప్పి కావచ్చుననే సందేహాలతో సతమతమయ్యే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఈ రెంటికీ తేడా తెలియక గాభరాతో ఇసిజి చేయించుకునే వారూ ఉన్నారు. ఈ బిజీలైఫ్‌లో ఒత్తిడి చాలా ఉంటోంది. దీనివల్ల వచ్చేదే ఛాతీలో మంట, గ్యాస్ట్రిక్ మరియు జీర్ణ వ్యవస్థ స్తంభింపచేస్తుంది. దీనికి సంబంధించి పూర్తిగా తెలిస్తే తగ్గించుకోవడం పెద్ద సమస్య కాదు. దీనికోసం కంగారుపడి డాక్టరు దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంట్లోనే అందుబాటులో ఉండే వస్తువులతోనే ఛాతిలో మంటను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు కొబ్బరి నీళ్ళు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఉత్తేజాన్ని ఇస్తుంది. గుండె మంటను తగ్గిస్తుంది. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. సాధారణంగా ఈ సమస్యలను నివారించడానికి బొప్పాయి, అరటి, అలోవెరా జ్యూస్, మరియు కొన్ని ఆర్గాన్స్ బాగా సహాయం చేస్తాయి. అలాగే క్యాల్షియం రిచ్ ఫుడ్స్ కూడా హార్ట్ బర్న్ తగ్గిస్తాయి. మరి హార్ట్ బర్నింగ్ ను తగ్గించే మరికొన్ని ఆహారాలను ఉపయోగించి చూడండి. అప్పటికీ తగ్గకపోతే డాక్టరును సంప్రదించండి.



**ఆరెంజ్:** మీరు తినేటటువంటి ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఆరెంజ్, ఆపిల్స్, ద్రాక్ష, ఆప్రికాట్, లెమన్, రాస్ బెర్రీ మరియు స్ట్రాబెర్రీ అధికంగా తీసుకోవాలి. ఇవి హార్ట్ బర్నింగ్ ను తగ్గిస్తాయి. ఆరెంజ్ లో అసిటిక్ ఆమ్లం అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. దాంతో ఛాతీలో మంటను తగ్గిస్తుంది.



**సీఫుడ్స్:** సీఫుడ్స్ ముఖ్యంగా చేపల్లో టోరిన్ అధికంగా ఉండి గ్యాస్ట్రిక్ ఆమ్లాన్ని తగ్గిస్తుంది.



***సోంపు గింజలు:*** కప్పు నీటిలో సోంపుగింజలు వేసి ఉడికించి రాత్రంతా వాటిని అలాగే ఉంచి, తెల్లవారి గింజలను వడకట్టి ముఖం కడుక్కున్న వెంటనే ఆ నీటిని తేనెతో కలిపి తీసుకోవాలి. ఎసిడిటీని తగ్గించుకోవడానికి ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.



**బెల్లం:** భోజనం చేసిన వెంటనే చిన్న బెల్లం ముక్కను బుగ్గలో ఉంచుకొని నెమ్మదిగా ఆ రసాన్ని మింగాలి. కడుపులో ఎసిడిటీని తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.



**అలోవెరా జ్యూస్:** చాల పరిశోధనల ప్రకారం, గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి అలోవెరా బాగా సహాయపడుతుంది.

అలో వెరాలో విటమిన్ ఎ, బి1, బి2, బి3, సి మరియు ఇ వంటి విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెల్లో మంటను తగ్గిస్తుంది.



**లికోరైస్:** ఈ మూలికలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల ఇది గుండెలో మంటను తగ్గించే సమర్థ వంతమైన మందుగా పనిచే స్తుంది. లికోరైస్ కొలెస్ట్రాల్ తిరిగి ఏర్పడటాన్ని నిరోధిస్తుంది. గాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడకుండా నివారిస్తుంది.



## హార్మోనుల అసమతుల్యతను గుర్తించడం ఎలా...?

ప్రస్తుత కాలంలో హార్మోనల్ ఇంబ్యాలెన్స్ అనేది సర్వ సాధారణంగా మారింది. అందుకు ముఖ్య కారణం ఒత్తిడితో కూడిన జీవన శైలి మరియు తీసుకొనే అనారోగ్యకరమైన ఆహారం. దాంతో శరీరంలో హార్మోనల్ అసమతుల్యత ఏర్పడి అనేక సమస్యలకు దారి తీస్తుంది. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల పురుషుల కంటే స్త్రీలకే ఎక్కువ సమస్యల ఎవురౌతుంటాయి. ముఖ్యంగా మనిషి జీవించడానికి శ్వాస ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండడానికి హార్మోనులు కూడా అంతే ముఖ్యం. గర్భాశయంలో పిండంగా ఏర్పడినప్పటి నుంచి మనిషి జీవించి ఉన్నంత వరకు శరీరం మీద హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఈ హార్మోన్‌లు ఎక్సోక్రైన్, ఎండోక్రైన్ అని రెండు రకాలు. ఎక్సోక్రైన్ గ్రంథులు విడుదల చేసే స్రావాలు నాళాల ద్వారా స్రవిస్తాయి. ఎండ్రోక్రైన్ గ్రంథులకు నాళాలు ఉండవు, వీటి నుంచి వెలువడిన హార్లోన్లు రక్తంలో కలసి శరీరమంతా వ్యాపిస్తాయి. ఎక్సోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలుగా స్వేదగ్రంథులు, కాలేయాన్ని చెప్పవచ్చు. కాలేయం, క్లోమం జీర్ణరసాలను ఉత్పత్తి చేస్తాయి. పిట్యుటరీ గ్రంథి, థైరాయిడ్ గ్రంథి, పారాథైరాయిడ్, ఎడ్రినల్ గ్రంథులు ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. మగవారిలో వృషణాలు, స్త్రీలలో అండాశయాలు కూడా ఎండోక్రైన్ గ్రంథులకు ఉదాహరణలు. హార్మోనులు తగినంత విడుదల కావాలి. అవసరానికి మించి విడుదలైనా, తక్కువగా విడుదలైనా దుష్పరిణామాలు కలుగుతాయి. హార్మోన్ల విధులు: హార్మోన్లు మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయి జీవప్రక్రియ, శరీర నియంత్రణ, సంతానోత్పత్తి, వయసుకు తగిన మార్పులు, శారీరక విధులు ఆలోచన, ఆవేశం, సెక్స్ హార్మోన్‌ల వల్లనే కలుగుతాయి శరీరంలో గ్లూకోజ్ నియంత్రణ ఇన్సులిన్ పాత్ర హార్మోనుల అసమతుల్యత వల్ల ఏర్పడే సమస్యలు: థైరాయిడ్‌లోపం కారణంగా పిల్లల్లో మతిమరుపు, బరువు పెరగడం, జుట్టురాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని హైపోథైరాయిడిజమ్ అంటారు. ఆడపిల్లల్లో నెలసరి సమస్యలు, మొటిమలు, ఎదుగుదలలోపం, అతి బరువు, అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు ఉంటాయి. మగపిల్లల్లో మొటిమలు, ఛాతీ ఎక్కువగా ఉండడం, జుట్టురాలడం, మీసాలు, గడ్డాలు రావడంలో లోపాలు హార్మోన్‌ల వల్ల వచ్చే సమస్యలే. అలాగే గ్రోత్ హార్మోన్ ఎక్కువ తక్కువలు కూడా పొడవు పెరగడం మీద ప్రభావం చూపిస్తాయి. నిదానంగా పెరగడాన్ని డ్వార్ఫిజమ్, వయసుకు మించి పెరగడాన్ని జైగాంటిజమ్ అంటారు.

మహిళల్లో సంతానసాఫల్య సమస్యలు, బరువు పెరగడం, అవాంఛితరోమాలు, అండాశయంలో తిత్తులు, హైపర్‌థైరాయిడ్, కుషింగ్ వ్యాధి, మెనోపాజ్ దశలో సమస్యలు, మగవారిలో వీర్యకణాలు తక్కువగా ఉండడం, సెక్స్ సమస్యలు వంటివన్నీ హార్మోన్ తేడాల వల్ల వచ్చే సమస్యలు. ఈ విధంగా హార్మోన్‌లు పుట్టినప్పటి నుంచి చివరివరకు మానవశరీరంలో అమోఘమైన పాత్రను పోషిస్తాయి. మరి మనలో హార్మోనుల ఎక్కువ తక్కువ (హార్మోనుల అసమతుల్యత)ఉందనే తెలుసుకోవడానికి కొన్ని లక్షణాలు క్రింది విధంగా...

**వేడిగా ఆవిర్లు** : సడెన్ గా మీ శరీరం నుండి లేదా చెవుల ద్వారా వేడి గాలులు వస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ లక్షణం మీరు మోనోపాజ్ దశ చేరుకోబోతున్నట్లు కూడా తెలిపే లక్షణమే. హార్మోనుల అసమతుల్యత వల్ల కూడా మీలో ఈ సమస్య ఎదురు కావచ్చు. **సడెన్‌గా బరువు పెరగడం**: మీరు రెగ్యులర్ గా వ్యాయామం చేయకపోయినా.. సరిగా భోజనం చేయకపోయినా..కూడా మీరు బరువు పెరుగుతుంటారు. ఇది కూడా హార్మోణుల అసమతుల్యత వల్లే అని గ్రహించాలి.

**రుతుక్రమంలో తేడాలు** : ఫీమేల్ హార్మోనుల వల్లే స్త్రీలో ప్రతి నెలా రుతుక్రమం వస్తుంటుంది. కాబట్టి శరీరంలో ఏదైనా హార్మోనుల అసమతుల్యత వల్ల రుతుక్రమంలో కూడా తేడాలు ఏర్పడుతాయి. రుతక్రమం చాలా ఆలస్యంగా రావడం లేదా లేదా అనుకున్న డేట్ కంటే ముందుగా అయిపోవడం జరుగుతుంది.



**చెమటలు** : హార్మోనుల తేడా వల్ల మీలో అధిక చెమటలు..వేడి కలగడానికి కారణం అవుతుంది.

హార్మోనులు మార్పు చెందడం వల్ల మీరు అధిక చెమటలు మరియు అలసటకు కారణం అవుతుంది.

**చీకాకు**: మహిళలు మరియు వారి మానసిక ఆందోళన మీద చాలా జోకులే ఉన్నాయి. అయితే , అవి తమాషా కాదు డిప్రెషన్ మరియు శరీరంలో ఉష్ణోగ్రతలో మార్పులు ఇవన్నీ చాలా సాధారణంగా ఏర్పడుతుంటాయి. అందుకు కారణం హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్

**లైంగిక జీవితం మీద అనాసక్తత**: మీరు ఎప్పుడైతే వేడి ఆవిర్లకు గురిఅవుతున్నారో మరియు మీరు ఎటువంటి కారణం లేకుండా విసుగు చెందుతున్నా..ఖచ్చితంగా మీ లైంగిక జీవితం మీద ప్రభావం చూపుతుంది.

**సంతాన లోపం:** సంతానం కలగకపోవడం. కొంత కాలంగా గర్భధారణకోసం ప్రయత్నం చేస్తున్నా సంతాన కలగకపోవడం, అప్పుడు మీరు ఖచ్చితంగా హార్మోనల్ టెస్ట్ చేయించుకోవడం దానికి తగ్గవిధంగా డైయట్ ను ఫాలో అవడం చాలా అవసరం.

**జుట్టు ఊడిపోవడం:** హార్మోనుల వల్ల హెయిర్ గ్రోత్ ఉంటుంది . మీకు హై హార్మోనల్ స్థాయిలు ఉన్నప్పుడు, మీ హెయిర్ గ్రోత్ చాలా వేగవంతంగా..మందగా పొడవుగా పెరుగుతాయి. అయితే హార్మోనుల అసమతుల్యత వల్ల మీ జుట్టు చాలా వరకూ నష్టపోవాల్సి ఉంటుంది.

**తల దిమ్మగా ఉండటం:** హార్మోనులు మీ శరీరంలో ప్రతి అవయవానికి చేరే రక్తంలో మలితమై ఉంటుంది కాబట్టి, హార్మోనులు మీ శరీరంలో ప్రతి భాగం ప్రభావితం అవుతుంది. హార్మోనులు అసమతుల్యత వల్ల మీ చురుకైన మెమరీ విఫలమైతే మీరు మతిమరుపుకు దారితీస్తుంది.

## సీఓపిడి తో జాగ్రత

### ఆస్థమా, అలర్జీ, బ్రాంకైటిస్

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారైకైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాధితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటారు. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటారు

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళి సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

# వైసీపీలో చేరిన నాగ మల్లేశ్వరి



మధురవాడ (విజయభాను న్యూస్) : సి.యం. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి పార్టీ శ్రేణులంతా కృషి చెయ్యాలని ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మహా విశాఖ 8 వ వార్డు పరిధి ఎండాడ లా కాలేజ్ వద్ద గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన డాక్టర్ మంచా నాగ మల్లీశ్వరి శనివారం తన అనుచరులతో కలిసి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెను సుబ్బారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఆకర్షితులై ఉన్నారన్నారు. అయన నిజాయితీ పాలన ప్రజల మనసు దోచుకుందని, దేశంలో ఎక్కడ లేని జగనన్న ఆరోగ్య సురక్ష సీఎం మదిలో మెదిలిన గొప్ప ఆలోచన అని కితాబిచ్చారు. అనంతరం నాగ మల్లీశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అంది స్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల, సీఎం మహిళలకు ఇచ్చే అధిక ప్రాధాన్యత నచ్చి ఈ పార్టీలో చేరానని పేర్కొన్నారు. నాయకుల సూచనల మేరకు అందరినీ కలుపుకొని పార్టీ అభ్యున్నతికి, రానున్న ఎన్నికల్లో విజయానికి తన వంతు పూర్తి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి, స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ శ్రీనివాస్, ఉత్తం నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కేకే రాజు, పార్టీ ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, సాంస్కృతిక విభాగం జోనల్ ఇంచార్జి వంకాయల మారుతి ప్రసాద్, 5,6,7 వార్డుల అధ్యక్షులు, పార్టీ నాయకులు వైవీ యువశక్తి రాష్ట్ర అధ్యక్షులు వంపు గుడి శ్రీనివాసరావు, మంచా యువసేన తదితరులు పాల్గొన్నారు.





శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా నియమితులైన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి విశాఖపట్నంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించడం జరిగింది. చిత్రంలో వ్యాపారవేత్త సంఘ సేవకుడు పేడాడ నర్సింగరావు ఉన్నారు.




విశాఖపట్నం పోర్టు స్టేడియంలో గత వారం రోజుల నుంచి జరుగుతున్న నేషనల్ అండర్ 11 చెస్ ఛాంపియన్షిప్ 2023 విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి.

# సముద్ర పరిశోధనలపై గీతంలో సదస్సు



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** సముద్ర వనరులు మరియు ఆక్వాకల్చర్ రంగంలో పరిశోధనలు ,వ్యాపార అవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ , సెంట్రల్ ఫిషరీస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ లతో కలిసి సంయుక్తంగా గీతంలో నిర్వహించిన ఈ సదస్సుకు ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరయ్యారు. సదస్సుకు అధ్యక్షత వహించిన శాంతి సవ్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో దాదాపు 31 మంది పరిశోధకులు సముద్ర సంబంధ పరిశోధనలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు .ముఖ్యంగా బయో ఫ్యూయల్స్ , వేస్ట్ మేనేజ్మెంట్, బయో రెమిడీయేషన్, సముద్రాల నుంచి ఔషధాల తయారీ వంటి పరిశోధనలు గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. కేంద్ర పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. సెంట్రల్ ఫిషరీస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ యు శ్రీధర్, డాక్టర్ మధుసూదన్ లు హాజరై ఆక్వా కల్చర్ రంగంలో అభివృద్ధి చేసిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేశారు. అలాగే తాము ఇటీవల కాలంలో సముద్ర రంగంపై జరిపిన పరిశోధన వివరాలను తెలియజేశారు. సముద్ర వనరుల లో పరిశోధనలకు ఉన్న అవకాశాలను తెలియజేశారు.

నేషనల్ ఇపిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ డైరక్టర్ డాక్టర్ వి.వి.ఎస్.శర్మ, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ దామ్మెదర్ బెల్లి షెనాయ్, డాక్టర్ జగదీష్ లోకనాధం, డాక్టర్ టి.ఎన్.ఆర్.శ్రీనివాస్ లు తమ ప్రసంగాలలో సముద్ర అధ్యయనాల ప్రాధాన్యతను వివరించారు. గీతం స్కూల్ సైన్స్ మైక్రో బయాలజీ మరియు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సీనియర్ ప్రొఫైల్ ఆర్ జ్ఞాన ప్రసూన, డాక్టర్ సమత బ్రాంచ్ గోపాల్, డాక్టర్ గార్గి గోస్వామి తదితరులు తాము చేయబడుతున్న పరిశోధనలు వివరించారు. ముఖ్యంగా కార్యక్రమంలో గీత గీతం రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డైరెక్టర్ డాక్టర్ రాజాఫణిపప్పు , గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేదవతి పాల్గొని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ఎం .అనిత పాల్గొని సముద్ర వనరుల ఆధారంగా చేపట్టే పరిశోధనలపై గీతం దృష్టి సారిస్తుందని దీనికి సంబంధించి స్థానిక కేంద్ర పరిశోధనా సంస్థల నుంచి సహకారం తీసుకోవడానికి తమ సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**– నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె 2వ జోన్ పరిధి ఆరిలోవలోని బాలాజీ నగరలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కుటుంబ వైద్య పథకం ప్రవేశపెట్టి సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారి వ్యాధులను గుర్తించి, వారికి తగిన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. 45 రోజులు పాటు సాగే ఈ కార్యక్రమంలో ప్రతి పేదవాడు వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా జీవించాలని మేయర్ సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు వైద్యం అందుతుందని ఆమె తెలిపారు. జివిఎంసి పరిధిలో 72 జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

అనంతరం డి.ఎం.హెచ్.ఒ. జగదీశ్వరరావు మాట్లాడుతూ, సచివాలయాల పరిధిలో గత 15 రోజులుగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించాలని, దీనిలో ముఖ్యంగా జనరల్, గైనిక్, ఆర్థో, కళ్ళు, డెంటల్ నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. బీపీ, షుగరు, కళ్ళు, దంతాలు లాంటి ఎన్నో అనారోగ్య సమస్యలకు వైద్యం అందుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, ఎ.ఎమ్.ఓ.హెచ్. ఎన్.కిషోర్, పలువురు డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏయూని సందర్శించిన ఐసిసిఎస్ఆర్ డైరెక్టర్

## -ఏయూ ప్రగతిపట్ల అమితమైన ఆనందం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్) డైరెక్టర్, ఏయూ పూర్వవిద్యార్థి వై.రమేష్ విచ్చేసారు. ముందుగా ఏయూ గ్రంధాలయ, ప్రభుత్వపాలన, రాజనీతిశాస్త్ర విభాగంలో వివిధ విభాగాల విద్యార్థులు, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధన పత్రాల ప్రచురణలో, పోస్ట్ డాక్టర్టల్ గ్రాంట్స్, ఫారిన్ ట్రావెల్ గ్రాంట్, డాక్టరల్ ప్రోగ్రామ్స్, రీసెర్చ్ ప్రాజెక్టులు మంజూరు చేయడం వంటి అంశాలను విపులంగా వివరించారు. ఏయూలో జరుగుతున్న వివిధ స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏయూ సిబ్, ఎలిమెంట్, అల్గారిథమ్, ఆ-హబ్‌లను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వై.రమేష్ మాట్లాడుతూ ఏయూని నూతన శిఖరాలకు తీసుకువెళ్లే దిశగా దార్శినికంగా పనిచేస్తున్న విధానాన్ని ప్రశంసించారు.

పూర్వవిద్యార్థిగా ఏయూ నూతన మౌళిక వసతులతో విరాజిల్లుతోందన్నారు. అధికారులు విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దిన మౌళిక వసతులు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నాను. ఐసిఎస్ఎస్ఆర్ అందించే వివిధ పరిశోధన సంబంధ ప్రాజెక్టులకు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున రమేష్‌ని సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ జి.వీర్రాజు, డాక్టర్ వి.ధనరాజు, డాక్టర్ జి.శివప్రసాద్, డాక్టర్ జి.ప్రభాకర్, పి.శెంకటేశ్వర్లు, డాక్టర్ షేక్ సులేమాన్, డాక్టర్ హరి బాబు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# అఫ్గానిస్థాన్‌తో ఫైనల్ మ్యాచ్ రద్దు.. టీమ్ఇండియాకు స్వర్ణం

హాంగ్‌జౌ: ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్‌లో భారత్– అఫ్గాన్ మధ్య ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. టాస్ ఓడి అఫ్గాన్ మొదట బ్యాటింగ్ చేసింది. అఫ్గాన్ ఇన్నింగ్స్‌లో 18.2 ఓవర్లలో ఆట పూర్తయిన తర్వాత వరుణుడు అంతరాయం కలిగించాడు. అప్పటికి అఫ్గాన్ 112/5 స్కోరుతో ఉంది. వరుణుడు శాంతించకపోవడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాదని తేల్చి టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన భారత్‌ను విజేతగా ప్రకటించారు. దీంతో టీమ్ఇండియా స్వర్ణ పతకం గెల్చుకోగా.. అఫ్గాన్ రజతం అందుకుంది. క్రికెట్‌లో భారత మహిళల జట్టు కూడా పసిడి పతకాన్ని గెల్చుకున్న సంగతి తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com